క్లుప్తంగా

సహజ రంగులతో హోలీ జరుపుకోవాలి

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



మెదక్ మున్సిపాలిటీ: హోలీ పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సహజ రంగులతో ప్రజలందరూ హోలీ పండగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

దాదాయిపల్లి మీదుగా బస్సు నడపాలి



ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు వినతిపత్రం అందిస్తున్న విక్రంగౌడ్

టేక్మాల్(మెదక్): టేక్మాల్ – సంగారెడ్డి బస్సు సర్వీస్‌ను మండలంలో మల్కాపూర్, దాదాయిపల్లి, కుసంగి గ్రామాల మీదుగా నడపాలని జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రంగౌడ్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మల్కాపూర్, దాదాయిపల్లి, కుసంగి గ్రామాల మీదుగా బస్సు నడిపితే కళాశాల విద్యార్థులకు, ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, ఆర్‌ఎంకు ఫోన్ చేసి బస్సు సర్వీస్ పలు గ్రామాల మీదుగా వేయాలని చెప్పానట్లు విక్రంగౌడ్ చెప్పారు.

'పోరాడి సాధించుకున్న తెలంగాణ కొంతమందికే'..

కొల్చారం(నర్సాపూర్): పోరాడి సాధించుకున్న తెలంగాణ కొంతమందికే పరిమితమైందని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర బీజేపీ నాయకుడు మురళీ యాదవ్ ఆరోపించారు. సోమవారం మండలంలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొల్చారం మండలం నర్సాపూర్ – మెదక్ మధ్యలో ఉన్నా.. అభివృద్ధికి చాలా దూరంలో ఉందన్నారు. ఎమ్మెల్యేను విమర్శించారు. సమావేశంలో మండలాధ్యక్షుడు దయాకర్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు రవికాంత్, చిన్నఘనాపూర్ బూత్ అధ్యక్షుడు బాబాగౌడ్, రాంపూర్ బూత్ అధ్యక్షుడు యాదగిరి, అంసానిపల్లి బూత్ అధ్యక్షులు రవీందర్‌గౌడ్, యాదగిరి, రఘువీర్, మల్లాగౌడ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద వీధిలైట్లు ఏర్పాటు



పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్

నర్సాపూర్: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆయా మతాల ప్రార్థనా స్థలాల వద్ద అవసరం మేరకు వసతులు కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ అన్నారు. సోమవారం వీధి లైట్లు అమర్చే పనులు తమ సిబ్బంది చేపట్టారని, వాటిని పరిశీలించి పలు సూచనలు ఇచ్చానని ఆయన చెప్పారు. ఇందులో కమిషనర్‌తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్ తదితరులు ఉన్నారు.

కార్గో సేవలు ప్రారంభం

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో సోమవారం ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్గో సేవలు ప్రారంభించారు. ఈ మేరకు మండల ప్రజలు ప్రభుత్వం అతి తక్కువ ధరకు కార్గో సేవలు ప్రారంభించిందని తెలిపారు. ఆర్టీసీ ఆర్ఎంఈ మారుతి, ఆర్‌సీఓ శ్రీనివాస్, డీఎంఈ పంతన, ఏజెంట్ స్వామి తదితరులున్నారు.

'సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీలు విఫలం'

నర్సాపూర్ రూరల్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీలు విఫలం అయ్యారని తెలంగాణ ప్రాంత తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డిని గెలిపించాలని సోమవారం మండలంలోని కాగజ్ మద్దూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లం, లక్ష్మణ్, తపస్సు జిల్లా ఉపాధ్యక్షుడు చక్రవర్తి, తపస్ నాయకులు మల్లేశ్, చెన్నారెడ్డి, సాయి కృష్ణ, కృష్ణ, షరీఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇంటినంబర్ ప్రక్రియ వాయిదా

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని డబుల్ బెడ్రూం లబ్దిదారుల నంబరింగ్ ప్రక్రియ వాయిదా పడింది. తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ శ్రీనివాస్, ఎస్‌ఐ ప్రకాశ్‌గౌడ్‌లతో కలిసి ఎంపికైన లబ్దిదారులకు చేగుంట డబుల్ బెడ్రూం ఇళ్లలో లాటరీ పద్ధతిలో ఇళ్లను కేటాయించడానికి సమావేశం ఏర్పాటు చేశారు. తొమ్మిది బ్లాకుల్లో 12 ఇళ్ల చొప్పున మొత్తం 108 ఉన్నాయి. నంబర్ల ప్రకియను వాయిదా వేస్తున్నట్లు తహసీల్దార్ ప్రకటించారు.

యథేచ్ఛగా రేషన్‌బియ్యం అక్రమ రవాణా

పట్టించుకోని అధికారులు



అల్లాదుర్గం శివారులో రోడ్డుపైనే రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్న దృశ్యం

అల్లాదుర్గం(మెదక్): గ్రామాల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతోంది. రైస్ మిల్లు యాజమానులు కొంత మందిని నియమించుకొని గ్రామాల్లో రేషన్ బియ్యం కొనుగోలు చేసి, అక్రమ దందాకు శ్రీకారం చూట్టారు. పట్టపగలు రేషన్ బియ్యాన్ని లూనాలపై రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేస్తూ, రవాణా చేస్తుండగా ‘సాక్షి’ కెమెరాకు చిక్కారు. ఈ సంఘటన సోమవారం అల్లాదుర్గం శివారులో చోటు చేసుకుంది.

అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ మండలాల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. పెద్దశంకరంపేట మండలానికి చెందిన కొందరు లూనాలపై వచ్చి రేషన్ బియ్యం కొనుగోలు చేస్తూ ఒక్కొక్కరు మూడు, నాలుగు క్వింటాళ్ల బియ్యం కొనుగోలు చేస్తున్నారు. ఈ బియ్యం పెద్దశంకరంపేటలోని ఓ రైస్ మిల్లుకు తరలిస్తున్నారు. చిన్న చిన్న వ్యాపారం పేరుతో ఈ దందా జోరుగా సాగుతోంది. ముగ్గురు వ్యక్తులు అల్లాదుర్గం శివారులో 161 హైవే రోడ్డుపై మూడు లూనాలపై 10 క్వింటాళ్ల వరకు బియ్యం కొనుగోలు చేస్తూ తరలించారు. పట్టపగలే ఈ దందా కొనసాగుతున్నా.. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఈ రేషన్ అక్రమ దందా ప్రతీ నెల 1 నుంచి 20 వరకు జరుగుతోంది. ఇప్పటికైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూమి వివరాలు కావాలి

సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు



వినతిపత్రం అందిస్తున్న తండావాసులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి హరిచంద్‌తండా వద్ద గల సర్వేనంబర్ 245లో ప్రభుత్వ భూమి ఉందని, వాటి వివరాలు అందజేయాలని హరిచంద్‌తండా పంచాయతీ గిరిజనులు సోమవారం తహసీల్దార్ కమలాద్రికి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశారు. వార్డు సభ్యులు రవీందర్, తండావాసులు రమేశ్, శ్రీకాంత్, సురేశ్, ప్రసాద్, షేక్ ఇస్మాయిల్ తదితరులు 245 సర్వేనంబర్‌లోని పట్టాభూమిని కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్నారని సమాచార హక్కు చట్టం ప్రకారం పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు.

కుంగ్‌ఫూలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని జగ్గంపేట నవభారతి పాఠశాల ఆవరణలో కుంగ్‌ఫూలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం పాఠశాల హెచ్‌ఎం శ్రీకాంత్‌గౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. ఆదివారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో నిర్వహించిన భూంరెడ్డి స్మారక మొదటి నేషనల్ కుంగ్‌ఫూ పోటీల్లో స్పైరింగ్, కటాస్ విభాగంలో సంజన, శృతి, శ్రియాన్, భవజ్ఞ బంగారు, వెండి పతకాలు సాధించారు. వివేక్‌వర్ధమాన్ గౌడ్ రెండింటిలో వెండి పతకాలు సాధించగా, కటాస్‌లో ఏరోనికా, సాత్విక్, భానుప్రసాద్, నవదీప్, యశకవంత్‌లు వెండి పతాకాలు, మనస్వీ, తేజస్వి, రుత్విక్‌లు కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. తమ పాఠశాల నుంచి పోటీల్లో పాల్గొన్న ప్రతీ విద్యార్థి పతకం సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్, దేవి, గంగవేణి, శిరీష, రోజా, సరోజ, సమ్రీన్ భవానీ తదితరులు పాల్గొన్నారు.

‘గిరిజన మహిళపై బీఆర్‌ఎస్ నేతల కుట్ర’



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్: రిజర్వేషన్‌లో భాగంగా ఎంపీపీ అధ్యక్షురాలిగా ఎంపికైన జ్యోతిని బీఆర్‌ఎస్ నాయకులు కుట్ర చేసి, అధ్యక్ష పదవి నుంచి సస్పెండ్ చేయించారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి ఆరోపించారు. జ్యోతిని కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్‌లో చేరాలని నాయకుల ఆహ్వానాన్ని ఆమె తిరస్కరించింది. దీంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి కుట్ర చేసి జ్యోతిని సస్పెండ్ చేయించి, గిరిజన మహిళను అవమానించారని ఆయన ఆరోపించారు. పలు సందర్భాల్లో అధికారులకు ఫిర్యాదు చేసినా.. స్పందించని అధికారులు జ్యోతిపై ఎలా చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. సమావేశంలో పీసీసీ డెలిగేట్ రవీందర్‌రెడ్డి, నాయకులు రిజ్వాన్, మల్లేశ్, శ్రీనివాస్‌గుప్తా, అశోక్, దేవిసింగ్, ఆంజనేయులుగౌడ్, ఉదయ్‌కుమార్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అంగన్‌వాడీ ఆయాగా రజియా సుల్తానా



కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లి అంగన్‌వాడీ కేంద్రం ఆయాకు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు దక్కింది. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల మహిళా అధికారులకు అవార్డులను ప్రభుత్వం సోమవారం రాత్రి ప్రకటించింది. ఇందులో కౌడిపల్లిలోని నాల్గవ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా విధులు నిర్వర్తిస్తున్న రజియా సుల్తానా రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైంది.

నల్లపోచమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పడింది. ఈనెల 10 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవిత, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్, సయ్యద్ పాషా, ఎల్లం, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, ధనలక్ష్మీశేఖర్, వెంకటస్వామి, గోపాల్, శివరాజ్, రవీసాగర్, సంతోష్‌కుమార్, అంజాగౌడ్, శంకర్‌నాయక్, నారాయణరెడ్డి, శివ్వప్ప, లింగమయ్య వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

పెద్దశంకరంపేట(మెదక్): సైబర్ నేరాలపై సోమవారం విద్యార్థులతో కలిసి ఎస్‌ఐ బాలరాజు ఆధ్వర్యంలో పేటలో ర్యాలీ నిర్వహించారు. ఏఎస్‌ఐ సునీత, ప్రిన్సిపాల్ విఠల్‌నాయక్, కస్తూర్బా విద్యాలయం, మోడల్ స్కూల్ విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **కంటి వెలుగు శిబిరం ప్రారంభం**

నిజాంపేట(మెదక్): మండలంలోని నార్లాపూర్ గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ అమరసేనారెడ్డి, ధర్మారం పీహెచ్‌సీ ఆస్పత్రి వైద్యురాలు హరిప్రియ ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజేందర్, చల్మెడ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **చైనా రంగులు చల్లుకోవద్దు**

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో మంగళవారం హోళీ పండుగ జరుగనుందని సర్పంచ్ నర్సింలు సోమవారం తెలిపారు. ఈ పండుగలో చైనా రంగులు చల్లుకొని ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దన్నారు. పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు.

◆ **గజగట్లపల్లి మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడిగా వెంకట్**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని గజగట్లపల్లి గ్రామ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడిగా పసుల వెంకటేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బండారు సంతోష్, కార్యదర్శిగా శేఖర్, కోశాధికారిగా యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా భిక్షపతి, కృష్ణ, వెంకటయ్య, చంద్రం, శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

◆ **పంచాయతీ కార్మికుల దీక్ష**

మనోహరబాద్(తూప్రాన్): నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదని మండలంలోని పంచాయతీ కార్మికులు కాళ్లకల్ గ్రామ పంచాయతీ వద్ద సోమవారం దీక్ష చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి అసీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంగా వేతనాలు ఇవ్వకుంటే పూట గడిచేది ఎలా అని ప్రశ్నించారు. కార్మికులకు వేతనాలు చెల్లింకుంటే నిరవధిక దీక్షలో కూర్చుంటామన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వీరేశ్, కార్మికులు యాదమ్మ, స్వామి, అంజయ్య, రాజు, కృష్ణ, నర్సమ్మ, శంకరమ్మ, సుశీల, లక్ష్మి, శ్యామల, అనుసూజ, చిలకమ్మ, ఆగమయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థికసాయం**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని శాలిపేట గ్రామానికి చెందిన విద్యార్థి శ్రీజకు డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. ప్రతీ నెల తన చదువు కోసం ఐదు వేలను అందిస్తానని మాట ఇచ్చారు. ఈ నెలకు సంబంధించిన నగదును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోతరాజ్ రమణ, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్ విద్యార్థి శ్రీజకు అందించారు.

◆ **దుప్పట్ల అందజేత**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని రుద్రారం గ్రామంలోని ప్రార్థన మందిరంలో పాస్టర్ ప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ లక్ష్మణ్ 40 మంది వృద్ధులకు దుప్పట్లను అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, లక్ష్మణ్, పోచయ్య, రాములు పాల్గొన్నారు.

◆ **నేడు ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు**

నర్సాపూర్ రూరల్: ఈనెల 10 నుంచి ప్రారంభమయ్యే నాగులపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల డ్రా మంగళవారం ఉంటుందని ఆర్గనైజర్లు కె. శివకుమార్ టి. శ్రీనివాస్ తెలిపారు. పోటీల్లో పాల్గొనే టీం రేపు మధ్యాహ్నం లోగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మధ్యాహ్నం డ్రా తీసి ఏ టీంలు పోటీ పడతాయో తెలియజేస్తామని చెప్పారు. పోటీలు పూర్తిగా మండలంలోని నాగులపల్లి గ్రామంలో ఉంటాయన్నారు.

◆ **సీసీరోడ్డు పనులు ప్రారంభం**

టేక్మాల్(మెదక్): మండలంలోని చంద్రుతండాలో ఉపాధిహామీ నిధులతో మంజూరైనా సీసీరోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ స్రవంతి సర్దార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఇందులో ఉప సర్పంచ్ సునీత, ఎంపీటీసీ మోహన్, డైరెక్టర్ చందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వీరప్ప, వార్డ్ సభ్యులు సామ్య, జయరాం, జిల్యా, జగదీశ్, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **బీరప్ప ఉత్సవాలు**

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో సోమవారం బీరప్ప జాతరను నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హరికృష్ణ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ సులోచన, ఉపసర్పంచ్ నవీన్ తదితరులు ఉన్నారు.

◆ **బీజేపీ నిరసన దీక్షకు తరలిన పేట నాయకులు**

పెద్దశంకరంపేట(మెదక్): హైదాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన నిరసన దీక్షకు మద్దతుగా పేట మండలం నుంచి బీజేపీ అధ్యక్షుడు విఠల్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. మెడికో విద్యార్థి ప్రీతి కేసులో నిందితులకు ఉరిశిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు. ఇందులో కాశీరాం, నాయకులు శ్రావణ్, కృష్ణ తదితరులున్నారు.

◆ **పాఠశాలలో భూమిపూజ**

కొల్చారం(నర్సాపూర్): మన ఊరు – మన బడిలో భాగంగా రంగంపేట ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఇరిగేషన్ డీఈ జగన్నాథం కొబ్బరికాయ కొట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మహమ్మద్ ఖాజా అలీ, పంచాయతీ వార్డు మెంబర్ శంకరయ్య, నాయకులు పాల్గొన్నారు.

◆ **పాతపెన్షన్ విధానం అమలు చేయాలి**

మనోహరాబాద్(తూప్రాన్): పాత పెన్షన్ విధానం రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయాలని 2003 డీఎస్సీ ఉపాధ్యాయ పోరాట సమితి మండల అధ్యక్షుడు జాన్‌పాషా డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ.. 2004 తర్వాత ఉద్యోగులకు కేంద్రం పాత పెన్షన్ విధానం అమలు పరుస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. నాయకులు శాబొద్దీన్, ఉపేందర్, శివకుమార్, సుధాకర్, సత్యానందం, సుజాత, సురేఖ, స్వప్న, స్వర్ణలత, సుధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

◆ **కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా**

శివ్వంపేట(నర్సాపూర్): అపదలో ఉన్న బీఆర్‌ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా అన్నారు. శివ్వంపేటకు చెందిన కార్యకర్త మియ్యాడి నాగరాజు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈవిషయం తెలుసుకున్న జెడ్పీటీసీ సోమవారం ఆయనకు రూ.10 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ పద్మ, నాయకులు పోచగౌడ్, గౌరిశంకర్, కొండల్, అశోక్ ఉన్నారు.


◆ **హిందు ధర్మ రక్షణకు అందరూ కృషి చేయాలి**

చిన్నశంకరంపేట(మెదక్): హిందు ధర్మ రక్షణకు అందరూ కృషి చేయాలని శ్రీ మాధవానందస్వామి సరస్వతీ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీపాద పూజకు ఆయన హజరై, మాట్లాడుతూ.. మానవుల్లో భగవంతుని చూడాలని, దైవం దృష్టిలో అందరు సమానులేనని అన్నారు. కార్యక్రమంలో సోమేశ్వరాలయ అర్చకుడు సంగమేశ్వర శర్మ, భక్తులు తదితరులున్నారు.

◆ **ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం కృషి**

తూప్రాన్: ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని గడా(గజ్వేల్ నియోజకవర్గ ప్రత్యేకాధికారి) ముత్యంరెడ్డి అన్నారు. పట్టణంలోని 13 వార్డులో కంటి వెలుగు శిబిరం కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **విరాళం**



టేక్మాల్(మెదక్): మండలంలోని అచ్చన్నపల్లి గ్రామంలో నూతనంగా చేపడుతున్న గంగమ్మ ఆలయ నిర్మాణానికి మెదక్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త శ్రీనివాస్‌గౌడ్ సోమవారం రూ.లక్ష విరాళంగా ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

మండల అభివృద్ధికి కృషి చేస్తా



ఎంపీపీ నర్సింగ్‌రావుకి మిఠాయి తినిపిస్తున్న నాయకులు

నర్సాపూర్: మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని మండల కొత్త ఎంపీపీ నర్సింగ్‌రావు అన్నారు. ఆయన సోమవారం మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులతో పాటు ఎంపీడీఓ మారి ్సలూథర్ సమక్షంలో ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన బీఆర్‌ఎస్ పార్టీ తరఫున ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ మాట్లాడుతూ.. నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి చట్టం పరిధిలో అనర్హతకు గురైనందున చట్టం మేరకు ఎంపీపీ ఉపాధ్యక్షుడు నర్సింగ్‌రావును అధ్యక్షుడిగా జిల్లా అధికారులు ప్రకటించారన్నారు. నర్సింగ్‌రావు తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించబడ్డారని, త్వరలోనే ఎంపీటీసీ సంధ్యారాణి ఎంపీపీగా బాధ్యతలు తీసుకుంటారని వివరించారు. అనంతరం నర్సింగ్‌రావుకు బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ చంద్రాగౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, నాయకులు ఎంపీటీసీలు శివకుమార్, అశోక్‌గౌడ్, కవిత, సంధ్యారాణి, నాగరాజు, చింతకుంట శివకుమార్, వెంకటేష్‌గౌడ్, /జ్ఞానేశ్వర్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

పశువులు కట్టేసిన వ్యక్తికి నోటీసులు

సాక్షి ఎఫెక్ట్..



నోటీసులు ఇస్తున్న పంచాయతీ కార్యదర్శి

అల్లాదుర్గం(మెదక్): బడిలో మద్యం సీసాలు అనే శీర్షికతో సోమవారం ‘సాక్షి’దినపత్రికలో వార్త ప్రచురితమైంది. పాఠశాల తరగతి గదుల కిటికీలకు పశువులు కట్టేయడంపై, పశువులను కోసి మాంసం విక్రయాలు చేపట్టడంతో విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ‘సాక్షి’ వెలుగులోకి తెచ్చింది. ఈ వార్తకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి సవిత సోమవారం పశువులు కట్టేసిన కటికె సార్దర్‌కు నోటీసులు అందజేశారు. పాఠశాల అవరణలో పశువులు కట్టేయొద్దని, అక్కడ ఉంచిన ఇతర సామగ్రిని తరలించాలని నోటిసులో ఆదేశించారు. నోటిసులకు స్పందించకుంటే పంచాయతీ పశువులు, ఇతర సామగ్రిని స్వాదీనం చేసుకుంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విఠల్, కార్యదర్శులు రాములు, లింగప్పలు పాల్గొన్నారు.

గర్భిణులకు గుర్తింపు కార్డుల పంపిణీ

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందని,, గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని ఎంపీపీ రాజునాయక్ తెలిపారు. సోమవారం కౌడిపల్లి పీహెచ్‌సీలో గర్భిణులకు గుర్తింపుకార్డులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్, నాయకులు అమర్‌సింగ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు సోమవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ హెల్త్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అనీల్ కుమార్, హెడ్ నర్సు పావని, పగడయ్య, కిరణ్‌కుమారి, సిబ్బంది ఉన్నారు.



రామాయంపేట(మెదక్): నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు ఎంపీపీ సబిత హెల్త్ కార్డులు, మందులు అందజేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్ రవికుమార్, ఎంపీటీసీ సత్యనారాయణ, పీహెచ్‌ఎన్ అలకానంద, సిబ్బంది పాల్గొన్నారు.



నర్సాపూర్ రూరల్: రెడ్డిపల్లి పీహెచ్‌సీలో..

నర్సాపూర్ రూరల్: మండలంలోని రెడ్డిపల్లి పీహెచ్‌సీలో గర్భిణులకు నర్సాపూర్ ఎంపీడీఓ మార్టిన్ లూథర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయనిర్మల, రెడ్డిపల్లి సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ హెల్త్ కార్డులు, వృద్ధులకు మందుల కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు మాధురి రఘువరన్, సిబ్బంది చందు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్



నర్సాపూర్: చెక్కులు అందిస్తున్న సునీతారెడ్డి



చెక్కు అందిస్తున్న సర్పంచ్ చత్రియా నాయక్

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని నర్సంపల్లి పెద్దతండాలో సోమవారం తండా సర్పంచ్ చత్రియానాయక్ ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ తండా కమిటీ అధ్యక్షుడు బాషానాయక్, నార్సింగి సహకార సంఘం మాజీ చైర్మన్ తార్యానాయక్, ప్రస్తుత డైరెక్టర్ బిక్యా నాయక్, తండావాసులు పాల్గొన్నారు.

నర్సాపూర్: పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఆమె సోమవారం పలువురు లబ్ధిదారులకు నర్సాపూర్‌లోని ఆమె నివాసంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నాయకులు సత్యంగౌడ్, షేక్ హుస్సేన్, సూరారం నర్సింలు, సుధాకర్‌రెడ్డి, మహ్మద్ తదితరులు ఉన్నారు.

మహిళల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు

పెద్దశంకరంపేట(మెదక్): ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అనేక రకాల పథకాలను ప్రవేశ పెడుతుందని మండల ప్రత్యేకాధికారి, డీఎఫ్ఓ రవిప్రసాద్ అన్నారు. సోమవారం పెద్దశంకరంపేట పీహెచ్‌సీలో వైద్యసిబ్బంది, గర్భిణులు, బాలింతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం ప్రతీ పీహెచ్‌సీలో ప్రత్యేకంగా ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఫిఖ్ ఉన్నీసా, ఏఎస్‌ఐ సునీత, వైద్యులు వికాస్, సారిక, ఏపీఎం గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఎస్పీకి వినతి

మెదక్ మున్సిపాలిటీ: ఫార్మా కంపెనీ వారు నా పట్టాభూమి ఆక్రమించుకొని, అడ్డుకుంటే నన్ను చిత్రహింసలకు గురిచేశారని, న్యాయం చేయాలంటూ చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన కొంసాని శేకిరెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన కొంసాని శేకిరెడ్డి మాట్లాడుతూ.. వారం రోజుల క్రితం తన పట్టాభూమి సర్వే నెం.524/ఈ /2 గల భూమిలో కైలో ఫార్మా కంపెనీకి చెందిన కొంతమంది వ్యక్తులు ట్రాక్టర్, పారలు, గడ్డపారలు తీసుకొని వచ్చి నా పొలాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన నన్ను చంపేస్తామని బెదిరించడమే కాకుండా తనని చాలా చిత్ర హింసలు పెట్టారని, తన భార్య ప్రాదేయపడ్డ వినలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎస్పీ విచారణ చేసి ఫిర్యాదు దారుడికి చట్టప్రకారం న్యాయం జరిగేలా చూడాలని తూప్రాన్ డీఎస్పీకి సూచించారు. అలాగే జిల్లా నలుమూలల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చాయి.

ఘనంగా హోలీ సంబరాలు


వెల్దుర్తి(తూప్రాన్): ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా సోమవారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో హోలీ పండుగ సంబురాలు జరిగాయి.

తూప్రాన్: మండలంలోని ఆయా గ్రామాల్లో హోలీ పండగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం కృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు హోలీ సంబరాలు జరుపుకున్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులు హోలీ జరుపుకున్నారు.



కౌడిపల్లి(నర్సాపూర్): పాఠశాలలో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు

టేక్మాల్(మెదక్): మండలంలోని పలు గ్రామాల్లో హోలీ నిర్వహించారు.

రామాయంపేట(మెదక్): పట్టణంలోని మంజీరా విద్యాలయంలోని హోలీ నిర్వహించారు.